


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 12 ఆగష్టు 2025


# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

◆ ఆయిల్ ఫామ్ ప్యాక్టరీనీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



**నంగునూరు.మేజర్ న్యూస్ :-**

నంగునూర్ మండలం లోని నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ప్యాక్టరీనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలి. పబ్లిక్ మీటింగ్ ప్లేస్ సంబంధించి జంగల్ క్లియరెన్స్ తీసుకోవాలి. పబ్లిక్

మిగతా 2 లో..

## 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి:

◆ పి.ప్రావిణ్య, జిల్లా కలెక్టర్



6 లో..

## భవిత కేంద్రం రూపు రేఖలు మార్చే దిశగా

# పటిష్ట చర్యలు

◆ 14 లక్షల వ్యయంతో మౌలిక వసతులు కల్పన

◆ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తో కలిసిఎఫ్ ఎల్ ఎన్ కార్యచరణ ప్రణాళిక టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

భవిత కేంద్రం రూపు రేఖలు మార్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లా కేంద్రం లోని ఎంపీడీవో



మిగతా 2 లో..

## ఏడుపాయల హుండీ ఆదాయం

# 26,59,009 లక్షలు

**మెదక్ మేజర్ న్యూస్**



ఏడుపాయల హుండీ ఆదాయం 26 లక్షల59 వేల 9 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో ఈ లెక్కింపు కొనసాగింది. 45 రోజులకు గాను ఉండే లెక్కింపు నిర్వహించారు. ఉండి లెక్కింపునకు స్పెషల్ ఆఫీసర్ సహాయ కమిషనర్ సులోచన పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడుపాయల సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్, ప్రతాప్ రెడ్డి ,శ్రీనివాస్ శర్మ ,బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు. ఉండి లెక్కింపు సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పాపన్నపేట పోలీసు సిబ్బంది తో తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## అక్రమ నిర్మాణల

# తొలగింపు

**కంది, ఆగస్టు 11: మేజర్ న్యూస్.**

చేర్యాల మండలంలోని హైవే బిటి పక్కన ఉన్న సి లింగ్ భూముల్లో ఏర్పాటైన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ శాఖ చర్య తీసుకుంది. గ్రామ సరిహద్దుల్లోని



మిగతా 2 లో..

# తప్పిన ప్రమాదం...!

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**




స్కూల్ బస్సు కు తప్పిన ప్రమాదం ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే క్రమంలో కారు ప్రైవేట్ స్కూల్ బస్సును ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన సోమవారం మెదక్ మండలం పాతూరు శివారులో జరిగింది. స్థానికుల కథనం మేరకు హవేలీ ఘనపూర్ కు చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు

మిగతా 2 లో..

## సఖి కేంద్ర మహిళల హక్కులపై అవగాహన కల్పించండి




5 లో..

## భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

2 లో..

# భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ ప్రావిణ్య జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మున్సిపల్, పోలీసు ,వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు జిల్లాలోని వాగులు వంకలు చెరువులో కుంటలు పొంగిపొర్లుతున్నాయని అటువైపుగా ప్రజలు వెళ్లకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.చెరువుల నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కట్టలు, తూములు తెగే అవకాశాలున్న ప్రాంతాల్లో ముందస్తు గా బారికేట్లు ఏర్పాటుచేయాలని నీటిపారుదల శాఖకు ఆదేశాలు జారీ చేశారు. కాలువలు, చెరువుల్లో పిల్లలు, పెద్దలు ఈతకు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట ఇసుక బస్తాలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు . విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రజలు దగ్గరగా వెళ్లకుండా చర్యలు చేపట్టాలని, వర్షాల సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు పశువులు దగ్గరగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖఅధికారులను ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని. భారీ వర్షాల కారణంగా అంటూ వ్యాధుల ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు అన్ని మండల కేంద్రాలలో మున్సిపల్ కేంద్రాలలో స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని మంజీర పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పలారం బండి ఊరేగింపు



**మద్దూర్ మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో కురుమ సంఘం యూత్ ఆధ్వర్యంలో బీరప్ప బోనాల పండుగలో భాగంగా ఆదివారం రాత్రి పోచమ్మ తల్లి పలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రె పొట్టేలతో పలారం బండి కట్టి ఊరేగింపు గా గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పోతరాజుల విన్యాసాల మధ్య అట్టహాసంగా ఊరేగింపు నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా పలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని చూసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులను కురుమ సంఘం యూత్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు బద్దిపడగ కృష్ణారెడ్డి, బెల్లపు యాదయ్య, మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ మద్దూర్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిలి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ అందే భూపతి, బిఆర్ఎస్ నాయకులు గూళ్ళ ఆనందం, నల్ల బాల్ రెడ్డి, కురుమ సంఘం యూత్ నాయకులు అశోక్, నరేష్, రాజు, శివలింగం, విటల్, కురుమ సంఘం సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి

**మునిపల్లి మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి చిన్న చల్మెడ నుండి అంతారం రహదారి వంతెన పైనుంచి పొంగిపోలుతున్న స్కూల్ బసు రాకపోకలు స్తంభించాయి భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**కంది మేజర్ న్యూస్.**

కంది మండలం వడ్డన్నగూడ తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు గిరిధర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం అ ర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ, “తండా ప్రజలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక చదువుకు దూరమవుతున్నారు. జిల్లా అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలి” అని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు, ఫ్యాక్టరీ దగ్గర పార్కింగ్ కోసం స్థల అన్వేషణ, ఫ్యాక్టరీ ఆవరణ లో పొదలను తొలగించాలని తెలిపారు. ప్రారంభానికి సంబంధించిన వేగంగా పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం కావాలని ఆయిల్ ఫ్రైడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

# భవిత కేంద్రం రూపు రేఖలు మార్చే దిశగా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయ పక్కన ఉన్న భవితా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తో కలిసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ముందుగా భవిత కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న ఫిజియోథెరపీ, సౌకర్యాలను నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు దివ్యాంగ పిల్లల్లో సామర్థ్యాలు పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనంతరం 14 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న చేపట్టిన మౌలిక సదుపాయాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యచరణ ప్రణాళిక టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించి సంబంధిత వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ భవితా కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి..)

సర్వే నంబర్లు 448, 449, 450 మరియు 451లో ఉన్న భూములు ప్రభుత్వ రికార్డుల్లో సి లింగ్ భూములుగా నమోదు అయ్యి ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.ఈ భూములపై కొంతకాలంగా కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం అందడంతో, రెవెన్యూ అధికారులు సంఘటితంగా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు. తదుపరి, అవసరమైన పూర్వ సమాచారం ఆధారంగా అక్రమ నిర్మాణాలను తొలగించారు.తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసు బలగాలు కలిసి ఈ చర్యలు చేపట్టారు. “సి లింగ్ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధం. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తాం,” అని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# తప్పిన ప్రమాదం...!

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులను తీసుకొని రామాయంపేట వైపు నుంచి వస్తుంది. మెదక్ వైపు నుంచి వెళుతున్న కారుకు బైక్ సడన్ గా రోడ్డెక్కడంతో బైక్ ను ఢీ కొట్టిన కారు దానిని తప్పించే ప్రయత్నంలో స్కూల్ బస్సును ఢీ కొట్టింది. ఒక్కసారిగా విద్యార్థులు ఉన్న బస్సును కారు ఢీ కొట్టడంతో సీట్లలో ఉన్న విద్యార్థులు ముందుకు కదలడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బైక్ పై వెళ్తున్న పాతూరుకు చెందిన అనిల్ కాలికి గాయాలైనట్లు తెలిపారు. వెంటనే ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. కారు బైక్ ను తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. బస్ డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

# మత్తు పదార్థాలకు వ్యసనంగా మారద్దు

**కోహెడ మేజర్ న్యూస్ :**

గంజాయి ఇతర మత్తుపదార్థాలకు యువత వ్యసనంగా మారవద్దని ఎస్సై అభిలాష్ అన్నారు.సోమవారం మండలంలోని బస్వాపూర్ గ్రామ జ్యోతిరామ్ తండాలో నార్కటిక్స్ డాగ్స్‌తో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కిరాణ షాపులలో,టీ హొటల్స్,అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. యువత తాత్కలిక ఆనందం కోసం జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు.మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన,విక్రయించిన వెంటనే డయల్ 100,తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టాబ్లెట్స్ పంపిణీ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ఆగస్టు 11 జాతీయ నులు పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని నంది కంది గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో, స్కూళ్లలో విద్యార్థులకు నులు పురుగుల టాబ్లెట్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చింటూ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ వీరన్న ఏఎన్ఎం సంగీత, ఆశ వర్కర్లు, స్కూల్ హెడ్మాస్టర్ మరియు జి హరికిషన్ జి యోహాను సంజీవరావు అనిల్ జి శ్రీనివాస్ ఎం వెంకటేశం మంగలి లింగయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండ జోల్ టాబ్లెట్ పంపిణీ...



**దుబ్బాక మేజర్ న్యూస్:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం గంభీర్పూర్ పాఠశాలలో విద్యార్థులకు ఏ ఎన్ ఎం సంధ్య ఆశ వర్కర్ జింక శోభ ఆల్బెండజోల్ టాబ్లెట్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్యార్థులకు తగు సూచనలు చేస్తూ వ్యక్తిగత శుభ్రత బయట పరిసర ప్రాంతాలలో మల విసర్జన చేయరాదని ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలాని తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాద్యాయులు ఏం డి షరీఫ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రామ లింగేశ్వర స్వామి వారి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**దుబ్బాక మేజర్ న్యూస్:**

దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర దేవాలయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ దేవాలయం మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి హయంలో అభివృద్ధి జరిగిందే తప్ప అప్పటినుండి ఇక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఇక్కడికి తీసుకొచ్చి ఈ దేవాలయాన్ని సుందర వందరంగా తీర్చిదిద్ది ప్రసిద్ధి గాంచిన దేవాలయంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలను నియంత్రించడంలో

# సీసీ కెమెరాలు కీలక పాత్ర

**ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**




**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్......**

నేరాలను నియంత్రించడం నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకమని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు సోమవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గౌడ సంఘం ముదిరాజ్ సంఘం మేస్త్రి సంఘం రజక సంఘం ఇతర షాపు యజమానులు మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారిపై ప్రధాన కూడలి వద్ద 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడం సీసీ కెమెరాల కీలకపాత్ర వహిస్తాయి. నిరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత సెన్సాఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు ముఖ్యమన్నారు. సీసీ కెమెరాలు 24 గంటలు నిరంతరాయంగా పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాలను అదుపు చేయడానికి పోలీసులతోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నేరస్తుడు నేరం చేయలేదాని చెప్పిన సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలో గ్రామాల్లో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గ్రామాలు పట్టణాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే 100 డయల్ కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సీసీ కెమెరాలు జియో ట్యాగిం గ్ ద్వారా సిద్దిపేట కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు తొగుట సిఐ లతీఫ్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ ఎస్ఐ శ్రీనివాస్ వివిధ సంఘాల అధ్యక్షులు,ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు షాపు యజమానులు మహిళలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రేగిపోతున్న దొంగలు



**మెదక్ మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో పెట్రేగి పోతున్న దొంగలు గత కొన్ని రోజులుగా వివిధ గ్రామాల్లో దొంగ లు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు కొన్ని రోజుల కిందట కొల్చారం గ్రామ పురోహితుడు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ శర్మ ఇంట్లో దొంగలు పడి 50 వేల రూపాయలతో హుడాయించురు దొంగలు మళ్లీ రంగంపేట గ్రామంలోని తిరుమల రైస్ మిల్లులో దొంగలు పడి బీరువా పగలగొట్టి మూడు లక్షల రూపాయలు ఎత్తుకెళ్లారు ఆదివారం కొల్చారం గ్రామంలో ని ముత్యం శ్రీనివాస్ గుప్త వ్యాపార సముదాయం కిరాణం షాప్ తాళాలు పగలగొట్టి దొంగలు 50 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు ఈ సంఘటనతో కొల్చారం మండల గ్రామాల్లో దొంగల భయానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు దొంగల పట్నం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## 13 లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మెదక్ మేజర్ న్యూస్**

తూప్రాన్ రైతులు కొత్త పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులు రైతులకు కొత్త పాసుపుస్తకం లేకున్నా ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎమ్మార్వో డిజిటల్ సంతకం చేసిన పేపర్ ను జత చేసి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు, రైతు బీమా కోసం 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, రైతులు అందరూ కొత్త పట్టా పాసు పుస్తకం కలిగిన రైతులందరూ రైతు వేదిక వద్దకు వచ్చి రైతు బీమా కు సంబంధించిన దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు,

# నేటి విద్యాసంస్థల బంద్ ను మినీ సకలజనుల సమ్మెగా ప్రభుత్వం గుర్తించాలి.

**చేర్యాల :**

నేటి విద్యాసంస్థల బంద్ ను రాష్ట్ర ప్రభుత్వం మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల అస్తిత్వం ఉనికి, ఆత్మగౌరవం కోసం జరిగే పోరాటంలో భాగంగా నేడు మంగళవారం జరిగే విద్యాసంస్థల బంద్ లో దాదాపు ప్రత్యక్షంగా 15,000 వేలా మంది విద్యార్థులు, పరోక్షంగా దాదాపు 11వందల మంది ఉపాధ్యాయులు, 115 పాఠశాలలు, ప్రైమరీ, హై స్కూల్, గురుకుల, మోడల్, కస్తూరిబా, జూనియల్, డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ లో పాల్గొననున్నాయని,పరోక్షంగా 30వేల మంది తల్లిదండ్రులు భాగస్వాములు అవుతున్నారని కావున ప్రభుత్వం తక్షణమే ఈ బందును మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా నలిగిపోతున్నటువంటి చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత జాప్యం చేయకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో అధికార పార్టీకి మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాలమోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్,నంగి కనకయ్య, కర్రే నర్సిరెడ్డి, లింగంపల్లి బాబు, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతే మా ముఖ్య బాధ్యత

## -అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు
## -సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు యంత్రాంగం ముందుకు సాగుతుందని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సైబర్ నేరాల పట్ల, మహిళా రక్షణకు ఉన్న చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో చదువుతోపాటు మంచి క్రమశిక్షణ నేర్చుకోవడం పై జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లోద్దని, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజు భార్గవి, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీ టీం బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ రజని, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

## తహసిల్దార్ అశోక్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తహసీల్దార్ అశోక్, వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 13 మంది అధికారులు హాజరయ్యారని, ప్రజల నుండి 5 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను సంబంధిత అధికారుల సమక్షంలోనే పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య. ఏవో గణేష్. ఎంపీ ఓ శ్రీనివాస్. పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి రావు చిత్రపటానికి...

# పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాల మహానాడు..

**తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్..**
**తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు...**



**దుబ్బాక మేజర్ న్యూస్:** దుబ్బాక నియోజకవర్గం పట్టణ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సోమవారం రోజున దుబ్బాక మండల మాల మహానాడు మండల అంబేద్కర్ కుల సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావు చిత్ర పటానికి పూల మాల వేసి చుండూరు మహావీరుల మృతులకు ప్రాణాలు కోల్పోయిన మాల అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా మాలలు అణచివేతకు గురైతున్న ఆత్మగౌరవంగా బ్రతుకుతున్నామని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణం నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి సురేష్ ఆస రాజశేఖర్ కాల్వ స్వామి బావజీ రమేష్ అస రాజు జర్నలిస్ట్ కీసరి శీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని

## ప్రభు ఆత్మ కమిటీ చైర్మన్



**కొండాపూర్:** రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా పథకానికి అర్హులైన ప్రతి రైతు తప్పక దరఖాస్తు చేసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు విజ్ఞప్తి చేశారు. 2020 జూన్ 5 నాటికి రిజిస్ట్రేషన్ అయిన రైతుల డేటా, భూభారతి ఫోటోలు వ్యవసాయశాఖకు అందినట్లు తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు జూన్ 13 లోపు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) ను రైతు వేదికలో సంప్రదించి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కావాల్సిన పత్రాలు: రైతు బీమా దరఖాస్తు ఫారం బుక్కు పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ అర్హులైన ప్రతి పట్టాదారు రైతు స్వయంగా AEOని కలసి ఈ పథకంలో చేరి ప్రయోజనం పొందాలని ప్రభు కోరారు

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన

**మెదక్ మేజర్ న్యూస్**




తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, తూప్రాన్ పరిధిలోని 1 వార్డు మరియు 2వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించారు, 12వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించారు, వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్లాస్టిక్ వాడకాన్నినిషేధించాలని, ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు తెలియజేశారు, వీది కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు, 10వ వార్డులో గల డి ఆర్ సి సి మరియు వర్మీ కంపోస్ట్ సెంటర్ లల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు, కార్యక్రమాలు మునిసిపల్ కమీషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించారు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని సింగీతం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు 1-19 సంవత్సరాలున్న పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చెయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫీక్ మియా వీరేశం అనిల్ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు,డాక్టర్ జకీయోద్దీన్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# డిఆర్డిఏ మహిళా సమాఖ్యలో అవినీతిపై సమగ్ర విచారణ చేయాలి



## సిపిఎం డిమాండ్.

**సంగారెడ్డి, ఆగస్టు 11:మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ మహిళా సమాఖ్యలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు (ఏవో) ఆయన ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మీడియాతో మాట్లాడుతూ, "మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కొందరు అధికారులు స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు," అన్నారు. గత రెండేళ్లుగా మహిళా సమాఖ్య లావాదేవీల్లో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, వ్యయాలు తక్కువగా ఉన్నా బిల్లులు అధికంగా చూపిస్తూ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ వివరాలు ఇప్పటికే పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చాయని, అయినప్పటికీ అధికారులు మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కూల్చిన పాత భవనాల నుండి రాయి, మట్టి తీసుకువెళ్లి వాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటమంటే ప్రజాస్వామ్యానికి అపహాస్యమన్నారు. అలాగే, షాపింగ్ కాంప్లెక్స్ కిరాయికి ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత లేదని, నోటిఫికేషన్ ప్రకారం రూ. 25,000 కంటే ఎక్కువ కిరాయిగా సూచించినా, కొందరికి తక్కువ ధరకు కేటాయించారని ఆరోపించారు. ఇటీవల నెలకొల్పిన మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌కు సంబంధించి ఖర్చుల విషయంలోనూ అనుమానాలు ఉన్నాయని, నిర్వహణ డిపాజిట్ కోసం అదనంగా రూ. 10 లక్షల వరకు ఖర్చు చేశారని తెలిపారు. "కొంతమంది అధికారులు, సిబ్బంది తమ నియామకాలను ప్రైవేట్ ఆస్తుల్లా భావిస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇతర జిల్లాలకు బదిలీ అయినా మళ్లీ సంగారెడ్డికే రాబోతున్నారంటే... ఇందులో ప్రణాళికాబద్ధమైన అక్రమాల ముసుగు ఉందని అనుమానం కలుగుతుంది," అని మాణిక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి పై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టకపోతే, జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్ర మహిళల హక్కులపై

# అవగాహన కల్పించండి

**బాధిత మహిళలకు అండగా భరోసా కేంద్రాలు**

**మెదక్ జిల్లా కేంద్రంలో భరోసా, సఖి సెంటర్స్ ను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కుల పై అవగాహన కల్పించాలని,లైంగిక దాడికి గురైన బాధితులకు అండగా భరోసా సెంటర్స్ రక్షణ కల్పిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల భరోసా , సఖి సెంటర్స్ ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.

ముందుగా భరోసా సెంటర్స్ సందర్శించి లీగల్, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్మెంట్ రికార్డింగ్ చేయు గదులను పరిశీలించి భరోసా సెంటర్ నిర్వాహణ తీరును ఆరా తీశారు . బాధితులకు నైపుణ్యాలు నేర్పించి సమాజంలో ఉన్నతంగా జీవించేలా భరోసా సెంటర్స్ దోహదపడతాయి అన్నారుఅనంతరం సఖి సెంటర్ ను సందర్శించినిర్వహణ తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి సెంటర్ ద్వారా ఇప్పటివరకు 1391 కేసులు పెట్టామని 1131 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు,నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు భరోసానిచ్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం నిర్వాహకులు రేణుక, లీగల్ కౌన్సిలర్ నిర్మల, ఐపీ అసిస్టెంట్ ఎన్ రమేష్,మల్టీపర్పస్ వర్కర్ .02 ఉమామహేశ్వరిసిబ్బంది భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి




**చేర్యాల మేజర్ న్యూస్....**

చేర్యాల మండలం నాగపురి గ్రామంలో యస్. బి. ఐ బ్యాంక్ లో ఖాతా ఉన్న ప్రతీ ఒక్కరూ కె. వై. సి. చేసుకోవాలని ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ మేరి సగయ ధనపాల్ అన్నారు. ఈ రోజు నాగపురి రైతు వేదికలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు లో వారు మాట్లాడుతూ రైతులు ప్రతీ సంవత్సరం క్రాఫ్ లోన్ రె నివల్ చేసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రమాద భీమా పాలసీ తీసుకోవాలని కోరారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసినప్పుడు ఎటువంటి ఓటీపీలు చెప్పవద్దన్నారు. ప్రతీ మహిళ ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జీఎం రవి కుమార్ వర్మ ఎస్బిఐ డిప్యూటీ జీఎం వినోద్ కుమార్ కస్తూరి,ఆర్ ఎం కె. మారుతి,చేర్యాల బ్యాంక్ మేనేజర్ బి.శ్రీలత, బ్యాంకు మిత్ర సేవకులు, బ్యాంకు ఖాతాదారులు,రైతులు,మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ

# ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

**పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల అడ్డుపడతాయి.**
**నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం.**
**జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు . నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపు రుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుండి ఒక సంవత్సరం వయసు నుండి 19 వారందరికీ వయసులోపు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఈరోజు ఆగస్టు 11 జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, పోవడం లాంటి సమస్యలు అనేకం తలుస్తుతాయన్నారు ఈ సమస్యల నివారణ కోసం. పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపు రుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచి దన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇల్లు తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం బోదకాలు నివారణ డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల , ఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## బోనాల పండుగలో పాల్గొన ఎమ్మెల్యే జిఎంఆర్

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**



గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణమాసం పురస్కరించుకొని.. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ ఐదు గుళ్ళ పోచమ్మ తల్లి అమ్మ వారి బోనాల పండుగలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం ఆయా కాలనీలలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు భయాందోళనలో గ్రామస్తులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకర కేంద్రాలుగా మారి గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. గ్రామం మధ్యలోనే ఉన్న కొన్ని ట్రాన్స్ఫార్మర్లు వర్షాకాలంలో పెద్ద శబ్దాలు చేస్తూ, మంటలు ఎగసిపడుతుండటంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, ట్రాన్స్ఫార్మర్ల శిథిలావస్థ కారణంగా ఏదైనా కరెంటు సమస్య తలెత్తినప్పుడు వెంటనే ఆన్-ఆఫ్ చేయడానికి సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడలు లేకపోవడంతో, పిల్లలు, పశువులు దగ్గరికి వెళ్లే ప్రమాదం అధికమైంది. ఇటీవలే కరెంట్ షాక్కు పశువులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకోవడం ప్రజల భయాన్ని మరింత పెంచింది.గ్రామస్తులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, ట్రాన్స్ఫార్మర్లను మరమ్మతు చేయడంతో పాటు రక్షణ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేస్తే ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.



# సమీకృత హాస్టల్ భవనంలో మేళ



**మెదక్ మేజర్ న్యూస్**

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తూప్రాన్ మండలంలో ఈ నెల 13వ తేదీ బుధవారం రోజున ఉదయం 9.00 గంటల నుండి బాలుర సమీకృత వసతి గృహం తూప్రాన్ నందు బోధనా భ్యసన సామగ్రి మేళా నిర్వహిం చుకోవటానికి నిర్ణయించినట్లు తూప్రాన్ మండల విద్యాశాఖ అధికారి పర్వతి సత్యనా రాయణ తెలిపారు. కావున ఉపాధ్యాయులందరు విద్యాశాఖ జారీ చేసిన సూచనలను అనుసరిస్తూ, తూప్రాన్ మండలాన్ని అగ్రగామిగా నిలబెట్టుటకు ప్రతీ ఒక్కరు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ క్రింది సూచనలను ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు. బోధనాభ్యసన సామాగ్రి మేళా మనలో ఉన్న ప్రతిభను ప్రదర్శించటానికి వచ్చిన అవకాశంగా భావించాలి. ప్రతీ ప్రాథమిక మరియు ప్రాథమికొన్నత పాఠశాల నుండి బోధనాభ్యసన సామాగ్రి మేళలో విధిగా పాల్గొనాలి. మేళలో ప్రదర్శించే ప్రతీది తరగతిగది బోధనలో ఉపయుక్తంగా ఉండాలి. వీలైనంత వరకు తక్కువ ఖర్చుతో ఎక్కువగా వినియోగపడేటట్లు ఉండాలి. బోధనాభ్యసన సమాగ్రి తయారిలో అవసరమైన చోట విద్యార్థులను కూడ భాగస్వాములను చేయాలి. ప్రదర్శన సందర్భంగా హాజరైన ఉన్నతాధికారుల సందేహాలను స్పష్టంగా, ఎలాంటి తడబాటుకు అవకాశం లేకుండా వివరించగలిగాలి. ఉత్తమ ప్రదర్శనల ఎంపికకోసం వచ్చిన న్యాయనిర్ణేతలు అన్నింటిని ఉత్తమంగా ఎంపిక చేసే రితీలో మనప్రదర్శనలు కొనసాగాలి. ప్రదర్శనల సందర్భంగా ఎక్కడ కూడ తొణికిసలాటకు తావులేకుండా స్థితప్రజ్ఞతతో అడుగడుగునా మన ధీరోధాత్తతను ప్రదర్శించాలి. ఉదయం 9.00 గంటల నుండి 9.45 గంటల వరకు మీ పాఠశాలకు కేటాయించిన టేబుల్ పై సామాగ్రిని మీకు సౌకర్యంగా ఉండేటట్లు పరిపూర్ణ అమరిక చేసుకోవాలి. ఉదయం 10.00 గంటలకు ముఖ్య అతిథులచే ప్రారంభ కార్యక్రమం ఉంటుంది. మధ్యాహ్నం 3.00 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుంది. మధ్యాహ్నం 3.30 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. మేళా నిర్వహణలో ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు మాత్రమే నిర్వహించాలి. సంబంధంలేని వ్యక్తులు ప్రవేశించి చేసే పనులకు అంతరాయం కలిగించే ప్రయత్నం చేయకూడదు. సభా నిర్వహణలో బాధ్యత అప్పగించిన వారు మాత్రమే ఉండాలి. సంబంధం లేని జోక్యం చేసుకుని ఎవరికి తోచిన సలహాలు వారు ఇచ్చే ప్రయత్నం చేయకూడదు, తూప్రాన్ మండలంలో పనిచేస్తున్న ప్రతీ ఉపాధ్యాయునిలో నిభిడికృతమైన రాజసం/ హుందాతనం ప్రస్ఫుటించుటింప చేయుటకు వేదికగా భావించాలీ ఒకసారి జ్ఞప్తికి తేవటానికి మాత్రమే ప్రయత్నం చేశాను. అందరూ సహృదయంతో స్వీకరించి బోధనా భ్యసన మేళాను ఫలప్రదంగా విజయవంతం చేయుటకు ప్రతీ ఒక్కరు భాగస్వాముల కావాలని ఎం ఈ ఓ పర్వతి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు



## జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్, సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.రెవిన్యూ , పోలీస్ , అగ్నిమాపక , పంచాయతీరాజ్, విద్యాశాఖ , వైద్య ఆరోగ్య , వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక , ఫారెస్ట్, పశు సంవర్ధక, తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు.ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి ,సి పి ఓ బాలశౌరి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**వట్టుపల్లి,సూర్య మేజర్ న్యూస్.**




వట్టిపల్లి మండలం పోతులబొ గుడ శివారులో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి. ఇంటర్ విద్యార్థులకు జహీరాబాద్ నియోజకవర్గం హద్దునూర్ మండలంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినందున ,విద్యార్థిని విద్యార్థులు నానఅవస్థలు ఎదుర్కోవలసి వస్తుంది. ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. విద్యార్థులు వివిధ గ్రామాల వాసులగుటచేత, పరీక్ష కేంద్రమునకు వెల్లి, పరీక్ష రాసి ఇంటికి రావడానికి ,తల్లిదండ్రుల మీద ఆధార పడవలసి వస్తుంది .తల్లిదండ్రులు వ్యవసాయ పనులు మానుకొని, బైక్ లేదా ఆటోలలో వెళ్లడంతో, సమయానికి పరీక్ష కేంద్రమునకు చేర లేక , మనస్థాపానికి గురి అయి,పరీక్షలు సరిగా రాయలేకపోవుచున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల అవస్థలను గుర్తించి, పోతులబొగుడమోడల్ స్కూల్ అండ్ కాలేజీలో, పరీక్ష కేంద్రము ఏర్పాటు చేయాలని ప్రభుత్వమును ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుచున్నారు.

# అప్రెంటిస్ శిక్షణ పొందడానికి వచ్చిన లైసెన్స్ సర్వేయర్లు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం మరియు ఆందోల్ మండలాలలో అప్రెంటిస్ శిక్షణ పొందడానికి పది మంది లైసెన్స్ సర్వేయర్లు వచ్చినట్లు ఎం సి మురళీధర్ తెలిపినారు .వీరు ఇప్పటికీ 50 రోజుల శిక్షణ పొందియున్నారు .ఇప్పుడు మండలం సర్వేయర్ మురళీధర్ ఆధ్వర్యంలో ఫీల్డ్ లోకి వెల్లి త్రిభుజాకారంలో గోళాకారంలో, చతుర్భుజాకారంలో, దీర్ఘ చతుస్రాకారంలో గల భూములను గొలుసుతో, డిజిటల్ మెథడ్ లో, డ్రోనితో, ఎలా కొలువాలో 40 రోజులు శిక్షణ పొందనున్నారు. సమాజం .సమాజంలో గల రకరకాల మనుషులతో ఎలా మాట్లాడాలో .ఎలా ప్రవర్తించాలో తెలియజేస్తామన్నారు. శుక్రవారం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా, షాహెద్నగర్ గ్రామం లో ఏడి శ్రీనివాస్, ఎంసీ మురళీధర్ పర్యవేక్షణలో పదిమందికి అప్రెంటిస్ శిక్షణ ప్రారంభించినారు. ఈ శిక్షణ శిబిరంలో ఎడి శ్రీనివాస్. ఎంసీ మురళీధర్, కే రాము, శిక్షణ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలంతా, సిద్ధి వినాయక ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, పాండు, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,నరసింహారెడ్డి ,వెంకన్న, హరిప్రసాద్, నాగరాజు ,శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**- మండల వ్యవసాయ అధికారి సతీష్**



**కోహెడ మేజర్ న్యూస్:**

దరఖాస్తుల తేదీ 05-06-2025 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు.వ్యవసాయ కార్యాలయంలో రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరిస్తారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-08-1966 నుండి 14-08-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలి.కోహెడ మండలంలో కొత్తగా 573 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయి.వీరిలో అర్హులైన రైతులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు రైతు భీమా కి దరఖాస్తు చేసుకొని ఎడల దరఖాస్తు చేసుకోగలరు. ఇదివరకే రైతు బీమాలో నమోదు చేసుకున్న రైతులు మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతు బీమాఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే,ఈనెల12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్ రెడ్డి,రాకేష్,శివ,రాకేష్,రూప,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అందిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజావాణి లో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి ,ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

# సైబర్ నేరాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ. డి .వి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజలందరికీ అవగాహన అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని తెలియజేశారు.పస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలను మోసాలకు గురి చేస్తున్నారని అన్నారు. అందువల్లన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం జరుగుతుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు.అందులో ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ మరియు ఆన్లైన్ షాపింగ్ లో బిగ్ సెల్ అంటూ జరుగుతున్న మోసాల నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా లాభాలను చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీసుకోవాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియజేశారు.పార్ట్ టైమ్ జాబ్ లు అంటూ సోషల్ మీడియా లో వచ్చే ఆఫర్లకు స్పందించకుండా జగ్రతగా ఉండాలని అన్నారు.ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు.

# భూభారతి ఇందిరమ్మ మోడల్ హౌస్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్



భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# స్టోన్ క్రషర్ పై తనిఖీలు

## పేలుడు పదార్థాలు స్వాధీనం

కంది, ఆగస్టు 11:మేజర్ న్యూస్.

కంది మండలంలోని బ్యాథోల్ గ్రామంలో ఉన్న ఒక స్టోన్ క్రషర్ పై విజిలెన్స్, రెవెన్యూ మరియు పోలీసు శాఖల సంయుక్త దళాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రషర్‌లో అవసరమైన అనుమతులు లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్‌కు ఉపయోగించే ముడి పదార్థాలను నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు.విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో జరిపిన తనిఖీల్లో గెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, ఫ్యూజ్ వైర్లు తదితర ప్రమాదకర పదార్థాలు పట్టుబడ్డాయి. ఈ పదార్థాలను రహస్యంగా నిల్వ ఉంచి, అక్రమ బ్లాస్టింగ్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సైట్ వద్ద సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, పేలుడు పదార్థాల నిల్వకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడాన్ని అధికారులు తీవ్రంగా తీసుకున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి, ముమ్మందు దర్యాప్తు జరుపుతున్నారు.అక్రమమైన బ్లాస్టింగ్ కార్యకలాపాలు ప్రజల జీవనానికి ప్రమాదం కలిగించే అవకాశముండడంతో, ఇలాంటి చర్యలు తక్షణమే నిలిపివేయాలని అధికారులు హెచ్చరించారు. స్టోన్ క్రషర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.



# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, షూ, పంపిణీ

మద్దూర్/మేజర్ న్యూస్....



మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామంలోని పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సహకారంతో ప్రస్తుతం చదివే 65 మంది విద్యార్థులకు సోమవారం స్పోర్ట్స్ యూనిఫామ్, షూ,లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బియ్య రమేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రేష్మ సౌకత్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

కొండాపూర్, మేజర్ న్యూస్

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతోందని తెలిపారు.'పటిష్టమైన నాయకత్వం, ప్రజల మద్దతు, అభివృద్ధి సంకల్పం %-% ఈ మూడు ఆధారాలపై స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను సొంతం చేసుకుంటుంది" అని ప్రభుదాస్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల కోసమే ప్రజావాణి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 21 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. . శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. . శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం

## హాజరైన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి

మెదక్ మేజర్ న్యూస్



మండల కేంద్రమైన కౌడిపల్లి లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ఉమాశంకర్ శర్మ పౌరోహిత్యంలో సాలె దుర్గమణి, శ్రీనివాస్ దంపతులు నవగ్రహ పూజ, వాస్తు పూజ శంకుస్థాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు తీర్థప్రసాదాలు అందింజేసీ చాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సిడిసి దుర్గా రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్న చిన్నం రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జయరాం, రాష్ట్ర కార్యదర్శి పద్మనాభం, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిస్కె నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మంగల్ పర్తి సందీప్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, బొడ్డు పెంటయ్య,పోల జనార్ధన్, పోల ప్రభాకర్, పోల శేఖర్, మంత్రి కృష్ణ, బొడ్డు యాదగిరి, మంత్రి ఆంజనేయులు, సగ్గం భీమేష్, పిచుక శ్రీనివాస్, పిష్కె శ్రీను, శ్యాంకుమార్, వెంకటేశం, శంకరయ్య, రమేష్, యాదగిరి, నరేందర్, వీరేశం, గ్రామ పెద్దలు పుండరికం గౌడ్, సత్యనారాయణ గౌడ్, మట్ట నీరజ,బిస పురుషోత్తం,మల్లేశం, ఉడుత రాజు, జగన్, సంగమేశ్వర్, నర్సింలు, రమేష్ గౌడ్, ఎండి రసూల్, గౌస్ పాషా, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందగిరి మాతాకు ప్రభుత్వ భూమి ఎందుకు ఇచ్చారో వివరాలు బయటపెట్టండి

మునిపల్లి మేజర్ న్యూస్



: మునిపల్లి మండలం బుదేరా చౌరస్తా సమీపంలోని సర్వే నంబర్ 30లో ఝురాసంగం మండలం బర్దిపూర్ ఆశ్రమానికి చెందిన ఆనం దగిరి మాతకు, చైతగిరి లకు రెండు ఎకరాల చొప్పున నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఎందుకోసమిచ్చారని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సిపిఎం మునిపల్లి మండల నాయకులు రమేష్ గౌడ్ డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఝురాసంగం మండలానికి చెందిన వారికి మునిపల్లి మండలంలో ప్రభుత్వ భూములు ఇవ్వడం ఏమిటని. వారికి ఏ ప్రభుత్వ స్కీం కింద మంజూరు చేశారు వివరాలు బయటపెట్టాలని ఆయన అన్నారు. మండలంలో అనేకమంది నిరుపేదలు ఉన్న వారికి ప్రభుత్వ భూమి ఇవ్వకుండా కోట్ల విలువ చేసే భూములను ఇతర మండలాల వాసులకు అప్పజెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ యొక్క భూములపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూమిని మండలంలోని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ జన్మదినం సందర్భంగా సోమవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ కి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు అభిషేక్ షెత్కార్ విట్టల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, కుమ్ము శేఖర్, చింటూ నరేష్ రమేష్, లక్ష్మణ్ నాయక్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబులెన్స్ రావడానికి రోడ్డు లేక నరకం అనుభవిస్తున్న తాండ ప్రజలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

డెలివరీ అయిన మహిళను కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగల్ గిద్ద మండలం మూనా తాండలో నిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంది ఒక గర్భిణీ మహిళ ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లేందుకు దారి లేక రెండు కిలోమీటర్లు ఆమె భర్త ఆమెను భుజాలపై మోసుకుంటూ తీసుకువెళ్లాడు ఈ సంఘటన చాలా దుర్మార్గం అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూనా తండాకు బీటీ రోడ్డును సాంక్షన్ చేయించాలని టెండర్ కూడా వేయించానని తెలిపారు ఈ చేతకాని ప్రభుత్వం ఈ దద్దమ్మ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డును వేయించకుండా నిర్లక్ష్యం చేయడం వలన ఈ దౌర్భాగ్యం ఏర్పడిందని తెలిపారు కాంట్రాక్టర్ల ను బెదిరించి వారినీ కమిషన్ అడుగుతున్నారని వారు పనులు చేయకుండా వెళ్ళిపోతున్నారని ఈ కారణంగానే నియోజకవర్గంలోని ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హరీష్ రావు,కు ఆహ్వాన పత్రిక అందజేత..

రామాయంపేట మేజర్ న్యూస్

మండల పరిధిలోని చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి కూతురు నికిత వివాహానికి హాజరుకావాలని సోమవారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, అలాగే మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,లకు వివాహ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల సుస్మిత,మణిత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర రావు, మాజీ సర్పంచ్ కేతావత్ సుభాష్, పాల్గొన్నారు.



# రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన రాజు సెట్ నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరై నూతన రైస్ మిల్లు ప్రారంభించి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపీపీ సత్యనారాయణ కృష్ణమూర్తి సెట్ భాస్కర్ సెట్ మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి రాధా కిషన్ సెట్ జిత్తు రెడ్డి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ఆల్బెండోజల్ ట్యాబ్లెట్ల పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండోజల్ ట్యాబ్లెట్ అందించామని డాక్టర్ సాయి కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 11 నూలి పురుగు దినోత్సవం రోజు 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆల్బెండోజల్ ట్యాబ్లెట్ ను అందించామని.ఈ ట్యాబ్లెట్ ద్వారా ఏలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా రక్తం వృద్ధి చెందుతూ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారియాదగిరి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, రమేష్,దేవయ్య, వెంకటస్వామి,ఆశ వర్కర్లుబండారి అనిత,కొమ్మటబాలమణి,పాల్గొన్నారు.